



# మనం వరంగల్

## ఉమ్మడి జిల్లా అనుబంధం

ఆదివారం, అక్టోబర్ 1, 2023

పేజీలు :


## కేయు పోలీస్ స్టేషన్‌లో

# రాష్ట్ర తొలి వృద్ధమిత్ర డెస్క్ ఏర్పాటు

**వరంగల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** రాష్ట్రంలో తొలిసారిగా వయో వృద్ధుల సమస్యల పరిష్కారం కై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయుసి పోలీస్ స్టేషన్ లో వృద్ధ మిత్ర డెస్క్ ఏర్పాటు చేశారు. వయో భారంతో జీవితాన్ని కొనసాగిస్తున్న వయోవృద్ధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూనే, వారిలో మనోధైర్యాన్ని అందిస్తూ వారికి వచ్చే సమస్యలపై తక్షణమే స్పందించి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2011 నియమావలిని అనుసరించి స్థానిక వయో వృద్ధులతో ప్రత్యేక కమిటీలను రూపొందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో తొలి వృద్ధ మిత్ర డెస్క్ ను శనివారం కేయుసి పోలీస్ స్టేషన్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా కేయుసి ఇన్స్పెక్టర్ ఏ అబ్బయ్య మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి వాళ్లు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రాధాన్యత క్రమంలో చట్టంలో పొందుపరిచిన విధంగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ తగు న్యాయం చేయబడును అన్నారు. ఈ కార్యక్రమంలో దామెర నర్సయ్య రిటైర్డ్ డిఎస్పి, అధ్యక్షులు సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గోపాలపురం మాట్లాడుతూ మా సంస్థ ప్రారంభించిన నుండి చేస్తున్న కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి సారిగా కేసి పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధమిత్రను ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా సిపి రంగనాథ్ కి, డిసిపి ఎంఎ భారీ కి, ఏసిపి కిరణ్ కుమార్ కి, ఎస్‌హెచ్‌ఓ అబ్బయ్య కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం నుండి సూపరింటెండెంట్ లక్ష్మీకాంత రెడ్డి, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ విద్యారణ్యపురి గౌరవ సభ్యులు, సింగరేణి, పోస్టల్ ఎన్‌టిపిసి, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, బొంగోని లింగయ్య, బూర సుజాత, నేరాల వారి లక్ష్మీనారాయణ, వృద్ధ మిత్ర కమిటీ సభ్యులుగా నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో కొండ బత్తుల రాజేందర్, నాగులుగాం నరసయ్య, చిదురాల సత్యనారాయణ, ఉపేంద్ర చారి, యాదగిరి, సాంబయ్య, నరసింహారామయ్య, పరికిపండ్ల వేణు, తేరాల యుగేందర్ పాల్గొన్నారు.

## కనీవినీ ఎరగనిరీతిలో

# స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తా

**- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**వరంగల్, సెప్టెంబర్ 30, మనం ప్రతినిధి :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కనీవినీ ఎరగని రీతిలో హైదరాబాద్ కు దీటుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 67 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్-2023 ఆధ్వర్యంలో శంభునిపేట ప్రభుత్వ పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 కబడ్డీ, కోకో, వాలీబాల్ వరంగల్ జోన్ లెవెల్ సెలెక్షన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వాన బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నరేందర్ అన్నారు. 90 శాతం నిరుపేదలు ఉన్న ఈ నియోజకవర్గంలో తెలంగాణ రాకముందు అభివృద్ధికి నోచుకోలేదన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన తెలంగాణ వచ్చిన తరవాత విద్యా వైద్యం బాగుండాలని నియోజకవర్గంలో ఏడు గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని ఒక్కో విద్యార్థికి లక్ష ఇరవై వేల రూపాయలు వెచ్చించి నాణ్యమైన విద్య మంచి భోజనంతో కూడిన మంచి -మిగతా 2లో






# ఉచిత చేప పిల్లల పంపిణీతో మత్స్యకారుల జీవితాలలో వెలుగులు

**-ఎమ్మెల్యే అరూరి**

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** మత్స్యకారుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచిత చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని కొనారెడ్డి చెరువులో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి 4 లక్షల 64 వేల 130 రూపాయల విలువగల 2 లక్షల 86 వేల 500 ఉచిత చేప పిల్లలను వదిలారు.





అనంతరం 14 కోట్ల రూపాయలతో చేపడుతున్న చెరువు కట్ట మారమ్మత్తు, సుందరీకరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హయాంలో మత్స్య కార్మికుల కష్టాలు తీరాయని వారు ఆర్థికంగా ఎదిగాలని, డబ్బులు పెట్టి చేప పిల్లలను పెంచే స్తోమత లేని వారికి వంద శాతం సబ్సిడీతో ఉచితంగా చేప పిల్లలను పంపిణి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రమేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్స్య కార్మికుల కోసం సొసైటీ ఏర్పాటు చేసి హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ రాష్ట్రమేనని అన్నారు. చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణనాథుడు

-అంగరంగ వైభవంగా జ్యోతినగర్ వినాయకుని శోభాయాత్ర
-నిమజ్జనానికి తరలిన జ్యోతినగర్ గణనాథుడు
-మండపం వద్ద అన్నదానాలు చిన్నారుల నృత్య ప్రదర్శన
-భక్తిశ్రద్ధలతో బొజ్జ గణపయ్యకు వీడ్కోలు



**జనగామ, సెప్టెంబర్ 30, మనం ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రం లోని జ్యోతి నగర్ కాలనీ విగ్నేషునికి అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం కనుల విందుగా జరిగింది. 11 రోజులుగా పూజించిన గణనాథునికి జిల్లా ప్రజలు భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిమజ్జన కార్యక్రమానికి బయలుదేరిన గణనాథుడికి కాలనీ వాసులు వీడుకోలు పలికారు. జనగామ జిల్లా కేంద్రంలోని జ్యోతి నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సుమన్, శశి, మధు, కర్రే రాములు, రాజులు కలిసి ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన ప్రసాదాలు అందించారు. అనంతరం స్వామి వారి వద్ద 11 రోజులు పూజలు అందుకున్న లడ్డు ప్రసాదాన్ని వేలంవేయగా మయూరి మోటర్స్ అధినేత 19, వేల రూపాయలకు దక్కించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన నిమజ్జనం కనులవిందుగా జరిగింది. జనగామ జిల్లా లింగాల గణపురం మండలం నెల్లుట్ల గ్రామ చెరువులో నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాటు చేసిన క్రేన్ల ద్వారా నిమజ్జనం చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అడుగడుగున భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నిమజ్జనం చేయించారు. దీంతో జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేసి స్వామివారికి ఘనంగా వీడ్కోలు పలికారు.







# ఆత్మీయ సందేశాన్ని అందించిన డాక్టర్ జాన్ వెస్లీ





**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** సెయింట్ లూయిస్ రివైవల్ మీటింగ్ 2023 సెప్టెంబరు 26న మిస్సోరీ లోని సెయింట్ లూయిస్ లో జరిగిన రివైవల్ మీటింగ్‌లో డా జాన్‌వెస్లీ ఆత్మీయ సందేశాన్ని అందించి వచ్చిన ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలుసుకొని ప్రార్థించారు. వారం మధ్యలో కూడా అనేకమంది దేవుని ప్రజలు ఆయాప్రాంతాల నుండి ఆసక్తితో మీటింగ్‌లో పాల్గొని దేవుని వాక్యాన్ని విని ఆత్మలో ఆనందించారు. అమెరికాలో జాన్‌వెస్లీ ఫౌండేషన్ ద్వారా జరుగుచున్న ఆత్మీయ, సేవా కార్యక్రమాలనుబట్టి దేవునికే మహిమ కలుగును గాక.

## పద్మశాలీల సర్వ సభ్య సమావేశం

**బచ్చన్నపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** శనివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో శ్రీ సిద్దేశ్వర సిల్క్స్ సొసైటీ సర్వసభ్య సమావేశము నిర్వహించారు. పద్మశాలీలు ఈ కార్యక్రమానికి జనగామ జిల్లా హ్యాండ్లూమ్ ఏడి చౌడేశ్వరి పాల్గొని వీవర్స్ ఆర్థిక ఎదుగుదల, పలు విషయాలపై చర్చించారన్నారు. సమావేశానంతరం చౌదేశ్వరిని సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం నరేష్, కొండ సిద్దయ్య, మంగళపల్లి కృష్ణమూర్తి, మచ్చ నరేందర్, గుర్రపు బాలరాజు, వల్లాల శీను, పాస్ కంటి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



### కనీవినీ ఎరగనిరీతిలో

# స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తా

**మొదటి పేజీ తరువాయి...**

విద్యను అందిస్తున్నామన్నారు. వైద్యంలో బాగంగా 1250 కోట్లతో 24 అంతస్థుల హాస్పిటల్ నిర్మిస్తున్నామని దేశంలోనే అతి పెద్ద ప్రభుత్వ హాస్పిటల్ గా నిలిచి అన్ని రకాల వైద్యాలు మనకు అందుబాటులో ఉండబోతున్నాయన్నారు. జిల్లా కేంద్రం చేసుకోవడం వల్ల నియోజకవర్గంలో కలెక్టరేట్ ఏర్పాటు చేకుంటున్నామని 29 శాఖల అధికారిలు ఇక్కడే ఉంటాయని మొట్టమొదటగా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ ఆఫీస్ ఓసిటీ ఇండోర్ స్టేడియంలో నెలకొల్పడం జరిగిందని జిల్లాకు సంబంధించిన స్పోర్ట్స్ అధికారులు వారి కార్యకలాపాలు ఇక్కడ నుండే కొనసాగుతున్నాయన్నారు. అన్ని వసతులతో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే జిమ్మేదారి తనదని



ఎమ్మెల్యే అన్నారు. గతంలో ఖిలా వరంగల్ లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కోసం స్థలం ప్రతిపాదించడం జరుగిందని కొన్ని కారణాల వల్ల అది ఆగిపోయిందని నేడు మరో చోట 25 ఎకరాలు కేటాయించి స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించబోతున్నామని నిధులు సైతం కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఇక్కడ పరిపాలించిన నాయకులు ఈ నియోజకవర్గాన్ని స్పోర్ట్స్ పరంగా, అభివృద్ధి పరంగా ఏమి చేయలేదని తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత తాను మేయర్ గా వున్నప్పుడు జెఎన్ఎస్ గ్రౌండ్ లో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తాను ఏదైనా పట్టు పడితే వదలనని నియోజకవర్గంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసే జిమ్మేదారి తనదని ఎమ్మెల్యే తెలిపారు. క్రీడలంటే తనకు ఎంతో ఆసక్తి అని క్రీడాకారులకు ఎప్పటికప్పుడు తన సహాయసహకారాలు అందిస్తూనే ఉన్నానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, స్వామి గౌడ్, బాలిన సురేష్, ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదా బాయి, ఉర్సు ప్రధానోపాధ్యాయులు పుసారాం, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సలార్, రవీందర్ హైమత్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి: వైద్యాధికారి సరోజ

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** క్షయ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాంతకంగా మారుతుందని వైద్యాధికారి సరోజ తెలిపారు. అయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ రెండు వారాలకంటే ఎక్కువ రోజులు దగ్గు ఉంటే వెంటనే క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిగ్రస్తులు కూడా క్రమం తప్పకుండా మందులు



మింగుతూ మంచి ఆహారపు అలవాట్లతో వ్యాధిని నివారించవచ్చని అన్నారు. వ్యాధిగ్రస్తులు ఇతరులకు వ్యాధి సోకకుండా మాస్క్ ధరించాలన్నారు. వ్యాధిగ్రస్తులకు దగ్గరగా ఉండే వారు కూడా ముందస్తుగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవలని సూచించారు. షుగర్ వ్యాధి గ్రస్తులు, కరోనా వచ్చి తగ్గిన వారు కూడా వ్యాధి నిర్ధారణ పరీక్షలు చయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శివాజి, హేమలత, మంజుల పాల్గొన్నారు.

## రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** శనివారం వివిఎస్ఆర్ నగర్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి అధ్యక్షుతన జరిగగా ఈ సమావేశానికి బచ్చన్నపేట ఎమ్మార్వో విశాలాక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎస్సీ ఎస్టీ హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు కలిగిన హక్కులపై అవగాహన కలిగి ఉండి తమకు రావలసిన పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కు ఉపయోగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని అన్నారు. అనంతరం కుల పత్రాలు లేక ఇబ్బందులు పడుతున్న వారికి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేసిన ఎమ్మార్వోకు ఎస్టీ బెల్ కులస్తులు గ్రామ సర్పంచి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఆంధ్రయ గ్రామస్తులు చవాన్, జైహింద్, యాదగిరి, గణేష్,అన్వర్, సిద్ధిరాములు, అనసూయ, మంగా, నరేష్, రాజు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా వలబోజు రమేష్



**నర్మెట్ట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** మండల ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడిగా వలబోజు రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు మండల కేంద్రంలోని వినాయక గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్ సహాయ కార్యదర్శి ఎక్కడ దేవి జనార్ధన్ ఎన్నికల బాధ్యులుగా వ్యవహరించగా హాజరైన సభ్యులు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కొంపెల్లి భాస్కర్ ఉపాధ్యక్షుడిగా బొడిగ వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గుడ్డేటి రామచందర్, సహాయ కార్యదర్శిగా ముదిగొండ అరుణ్ కుమార్, కోశాధికారిగా గొలుసుల కరుణాకర్, ఆర్గనైజర్ గా గోల్కొండ లక్ష్మణ్, ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు నిమ్మ కృష్ణారెడ్డి తదితర ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్లు, పాల్గొన్నారు.

## తరలిన ఆర్యవైశ్యులు చలో హైదరాబాద్



**నర్మెట, సెప్టెంబర్ 30, మనం న్యూస్:** ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధన కోసం ఆ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద తలపెట్టిన సాధన దీక్షకు మండలంలోని ఆర్యవైశ్యులు శనివారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా ఆర్యవైశ్యులను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని వారి అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కులాలలో మతాలలో పేదవారు ఉన్నారని ఆర్యవైశ్యులలోని పేదవారిని గుర్తించి ప్రభుత్వం తగిన రీతిలో సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జోగిపర్తి ఉపేందర్ సరాబు మధు, రామిని, శివరాజ్ గుప్తా, మెతుకు మధు, కాల భిక్షపతి, గజ్జెల్లి శ్రీశైలం, మెతుకు లక్ష్మణ్, మేసేటి వేణు, బిజిగం లక్ష్మీనారాయణ, బబ్బులు, సంపత్, శివశంకర్ గుప్తా తదితరులు తరలి వెళ్లారు.

## నర్సంపేట నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుల విస్తృత స్థాయి సమావేశం

**-ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు**
**-ఎర్రబెల్లి మదన్ మోహన్ రావు**
**-నర్సంపేటలో మదన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయం**
**-బిజెపి సీనియర్ నాయకులు**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలోనీ ఓ అతిథి గృహంలో బీజేపీ సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి మదన్‌మోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అందరూ మాట్లాడుతూ మదన్‌మోహన్ రావు నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ జెండా నర్సంపేట లో ఎగరవేస్తమని అందరం కలిసి పని చేస్తమని అన్నారు. అనంతరం మదన్‌మోహన్ రావు మాట్లాడుతూ జాతీయ పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చిన అందరూ కలిసి పార్టీ గెలుపు కోసం పోరాడాలని ఆయన నాయకులకు సూచించారు. బీ అర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటే అని కాంగ్రెస్ పార్టీ కి ఓట్ వేస్తే బీఅర్ఎస్ కు సీటు గా వెళు ్తందని అన్నారు. నర్సంపేట లో కేంద్ర ప్రభుత్వం 66 కోట్లు 250 పడకల ఆసుపత్రి ని మంజూరు చేయగా ఆ యొక్క భవనం నాణ్యత లేకుండా నిర్మాణం చేపడుతున్నారని దీనిపై తాను డిల్లీ లో జాతీయ అరోగ్య శాఖ విజిలెన్స్ కమిషనర్ కు పిర్యాదు చేసిన కూడా నర్సంపేట కు వచ్చిన అరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కనీసం దానిని పరిశీలించక పోవడం అంటే అవినీతిని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నరో ప్రజలల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్, తెలుగు దేశం పార్టీలు అధికారంలో ఉన్నపుడు అభివృద్ధి కంటే ఎక్కువగా అవినీతి జరిగింది అని ఈ ఒక్క సారి బీజేపీ కి అధికారం ఇవ్వాలని ప్రజలకు అర్థమయ్యేలా కార్యకర్త లు వివరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మల్లయ్య, గడ్డం ఆంజనేయులు, కునమల్ల పృథ్వీరాజ్, కోమల్ రెడ్డి, కొరిటల శ్రీనివాస్, లింగ బత్తుల యకసాయన్న, మౌనిక్ రెడ్డి, నూకల కృష్ణ యాదవ్, తల్లపెల్ళి రమేష్, దామచర్ల రామారావు, మాలల్ రావు, పవన్, వెనంకన్న, రంగారావు, తౌటు రమేష్, బచ్చు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం



**చిల్పూర్, సెప్టెంబర్ 30, మనం న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామివారి వార కల్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. జనగామ జిల్లా డిఎంహెచ్ఓ డి. రవీందర్ గౌడ్ దంపతులు ఆలయానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి శనివారం స్వామివారి వార కల్యాణంలో భాగంగా శనివారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో స్వామివారి వార కళ్యాణాన్ని వేద పండితుల మంత్రోచ్చారణలతో కనుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారి వార కళ్యాణాన్ని పురస్కరించుకొని ఆలయ పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణాన్ని తిలకించారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులే కాకుండా హనుమకొండ, జనగామ జిల్లాలకు చెందిన భక్తులు హాజరైనారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు సింగారం, అయినవోలు గ్రామానికి చెందిన చిలుకూరి కవిత, రవీందర్ రెడ్డి, హైదరాబాద్ కు చెందిన నండూరి ప్రపోజ్ సాంబశివరావు, పుణ్యవతి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీ ప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్, కృష్ణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో రోడ్డు భద్రత అవగాహన







**వరంగల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ వరంగల్ ట్రాఫిక్ పోలీస్ వారి అద్వర్యంలో రోడ్డు భద్రత అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా వరంగల్ ట్రాఫిక్ ఎసిపి ఎం భోజరాజు, హనుమకొండ ట్రాఫిక్ సిఐ ఎం సీత రెడ్డి, కాజిపేట్, వరంగల్ సిఐ లు ఎం వెంకన్న, కె సుజాత, ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ జన్ను శ్యామ్, ఫార్మసీ ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఎసిపి భోజరాజు, ఎం సీత రెడ్డి ప్రసంగిస్తూ ప్రస్తుత పరిస్థితిలో ఇలాంటి కార్యక్రమాలు అవసరం అని సూచించారు. విద్యార్థులకు రోడ్డుపై భద్రత అవగాహనా, డ్రంక్ అండ్ డ్రైవ్, మైనర్ డ్రైవింగ్, వితౌట్ డ్రైవింగ్ లైసెన్స్, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, వాహన పార్కింగ్ గురించి మొదలగు అంశాలను విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ శ్యామ్ మాట్లాడుతూ రోడ్డుపై మనం ట్రాఫిక్ నిబంధనలను పాటించినప్పుడే రోడ్డు పైన మనకు భద్రత భరోసా ఉంటుంది అన్నారు. మనం రోడ్లపైన వాహనం నడిపేటప్పుడు అజాగ్రత్తగా ఉండకుండా జాగ్రత్త వహించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించమని సూచించారు. కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లడుతూ ఇలాంటి కార్యకమాల వల్ల విద్యార్థులకు అవగాహనా కల్పించడం చాల అవసరం అని తెలిపారు. ఇలాంటి కార్యకమాలు మరి ఎన్నో నిర్వహించాలి అని, ఆదర్శ మారుతీ సుజుకి డ్రైవింగ్ స్కూల్, వరంగల్ ట్రాఫిక్ విభాగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ, విద్యార్థులు ఫ్యాకల్టీ, డ్రైవింగ్ స్కూల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి



**వరంగల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** ఆకస్మికంగా మరణించిన పోలీస్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ శనివారం అందజేసారు. వివరాల్లోకి వెళితే సివిల్ కానిస్టేబుల్ కె క్రాంతి కుమార్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ గత మే 05 వ తేదీన మరణించడంతో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7 లక్షల 84 వేల 460 రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ భార్యకు అందజేసారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం ఇంచార్జ్ అదనపు డిసిపి రాగ్యానాయక్, సూపరింటెండెంట్ యుగేందర్, పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధి శోభన్ గౌడ్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన సీనియర్ నాయకులు అలకపల్లి కిషోర్

**-గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే నన్నపునేని**




**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 23 కు చెందిన అలకపల్లి కిషోర్ శనివారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా 'ఓ' సిటీలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కిషోర్ కు గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గతంలో కిషోర్ బీజేపీ దళిత మోర్చా నగర అధ్యక్షులుగా, దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, ప్రస్తుతం సమాజ్ వాదీ పార్టీకి అర్బన్ జిల్లా అధ్యక్షులు, 2018 లో ఎమ్మెల్యే గా పోటీ చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వారు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు వారు తెలిపారు. గులాబీ పార్టీలో చేరినందుకు కిషోర్ కు ఎమ్మెల్యే నరేందర్ శుభాకాంక్షలు తెలిపి పార్టీలో సముచిత స్థానం కల్పించి కాపాడుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు ముఖ్య నాయకులు ఉన్నారు.

## క్రీడా దుస్తులు అందించిన సర్పంచ్ వెంకట్



**బచ్చన్నపేట, సెప్టెం బర్ 30, మనం న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట లో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొనే కొన్నె గ్రామ పాఠశాల విద్యార్థుల కు శనివారం స్పోర్ట్స్ డ్రెస్ లను సర్పంచ్ వెంకట్ గౌడ్ అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల స్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని, పాఠశాల పేరును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి హెడ్మాస్టర్ శోభారాణి, పిఇటి శేఖర్, ఇతర ఉపాధ్యాయులు, వార్డ్ సభ్యులు దశరథ తదితరులు పాల్గొన్నారు.

# చెట్ల పెంపకం ద్వారా పర్యావరణ సమతుల్యత





**వరంగల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం ట్రీ ప్లాంటేషన్ ఈ ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఐఐటీ బాంబే, రిటైర్డ్ ప్రొఫెసర్ నారాయణ్ ఖేద్కర్ హాజరై లాంఛనంగా ప్రారంభించారు. చెట్ల పెంపకం సాంకేతిక యువత యొక్క ప్రధాన బాధ్యత అని ముఖ్య అతిథి, ఐఐటీ బాంబే, రిటైర్డ్ ప్రొఫెసర్ నారాయణ్ ఖేద్కర్ వెల్లడి శనివారం, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, వాలంటీర్లు, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (ఎస్ఎసి), కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ కిట్స్‌డబ్ల్యు సంయుక్తంగా నిర్వహించిన ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా నిర్వహించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ను ముఖ్య అతిథి, ఐఐటీ బాంబే, రిటైర్డ్ ప్రొఫెసర్ నారాయణ్ ఖేద్కర్ కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ప్రారంభించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఐఐటీ బాంబే రిటైర్డ్ ప్రొఫెసర్ నారాయణ్ ఖేద్కర్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచం అటవీ నిర్మూలన, నేల కోత, పాక్షిక శుష్క ప్రాంతాలలో ఎడారీకరణ, గ్లోబల్ వార్మింగ్ వంటి అనేక పర్యావరణ సమస్యలతో పోరాడుతుందని తెలిపారు. చెట్ల పెంపకం క్యాంపస్ అందాన్ని, పర్యావరణ సమతుల్యతను కూడా పెంచుతుంది. భవిష్యత్తు తరాలకు డబ్బు లేదా ఆస్తులు సంపాదించడం ముఖ్యం కాదు ఆక్సిజన్‌తో కూడిన వాతావరణం చాలా అవసరమని ఆయన సూచించారు. చెట్ల పెంపకం సాంకేతిక యువత యొక్క ప్రధాన బాధ్యత అని, ఇది వాతావరణానికి ఆక్సిజన్‌ను అందిస్తుంది, కిట్స్‌డబ్ల్యు క్యాంపస్ లాగా గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది అని ఆయన నిర్ధారించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్య సభ ఎంపి కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఇట్టి ట్రీ ప్లాంటేషన్ ఈ కార్యక్రమాన్ని కిట్స్ వరంగల్ ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, నిర్వహించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా కిట్స్‌డబ్ల్యూ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం పరిశుభ్రమైన, మరింత అవగాహన కలిగిన సమాజాన్ని నిర్మించాలని మా నిబద్ధతకు నిదర్శనం, మొత్తం ఐక్యతా స్ఫూర్తితో, సామాజిక బాధ్యతను పంచుకున్నారు. ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యొక్క సమిష్టి కృషి నిస్సందేహంగా సమాజ ప్రయోజనం కోసం ఆకుపచ్చ, పర్యావరణ అనుకూల వాతావరణాన్ని సాధించాలనే వారి లక్ష్యానికి చేరువ చేసింది అని తెలిపారు. ఈ ర్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పి రమేష్ రెడ్డి, డీన్ అకడమిక్స్, ప్రొఫెసర్ వి రాజగోపాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ డాక్టర్ ఎం శ్రీనివాస్ రెడ్డి ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి ప్రభాకరాచారి, అసోసియేట్ ఎన్‌సిసి ఆఫీసర్, కెప్టెన్, డాక్టర్ ఎం రణధీర్ కుమార్, వివిధ విభాగాల విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, 100 ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పు సంక్షేమ సమావేశానికి ముమ్మరంగా ఏర్పాట్లు





**వరంగల్, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** ఖిలా వరంగల్ గ్రౌండ్ ను పరిశీలించి, ఏర్పాట్లపై సమీక్షించిన శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, కలెక్టర్, డిసిపి, మున్సిపల్ కమిషనర్ అక్టోబర్ 6 వ తేదిన ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. అనంతరం నిర్వహించనున్న సంక్షేమ సమావేశ సభ సందర్భంగా ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ ను శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, కలెక్టర్ ప్రావీణ్య, డిసిపి బారి, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఆర్డీవో, ఏసిపి లు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా సంక్షేమ సమావేశ ఏర్పాట్లు, స్టేజ్ సభకు వచ్చే ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాల్సిన ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో వారు చర్చించారు. సమావేశ స్థలానికి వచ్చే వాహనాల పార్కింగ్, సమావేశం ముగిసిన తరువాత ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలు వెళ్లే దారులపై వారు సమీక్షించారు. కట్టుదిట్టమైన భద్రతతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమావేశం పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షుడు, అధికారులు, ముఖ్య నాయకులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఉన్నారు.





# భువనగిరి చూపు బీసీల వైపు





**శ్రీనగర్ కాలనీ, సెప్టెంబర్ 30 :** భువనగిరి చూపు బీసీ ల వైపు మళ్ళింది యువకుడు, సేవా స్పూర్తి కలిగిన వ్యక్తి పచ్చమట్ల శివరజ్ గౌడ్ కు రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి భువనగిరి స్థానానికి టికెట్ కేటాయించాలని బీసీ సంఘాల డిమాండ్ ఊపందుకుంది. టెకెట్ పచ్చమట్ల శివరాజ్ గౌడ్ కే ఇవ్వాలని బీసీ లనుండి అధిష్టానానికి ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో శివరాజ్ గౌడ్ కే టికెట్ కేటాయిస్తారని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో చర్చ జరుగుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాలకు గాను రెండు నియోజకవర్గాలను బీసీ లకు కేటాయిస్తారని చర్చించుకుంటున్న సందర్భంలో భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ టికెట్ పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కు కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బీసీ వర్గానికి చెందిన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ గతంలో బీసీ సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షునిగా, ప్రస్తుతం డిసిసి ప్రధాన కార్యదర్శిగా, 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. అధిష్టానం మధిలో కూడా శివరాజ్ గౌడ్ కే టికెట్ కేటాయించాలి అనే ఆలోచనలో ఉన్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎంపి కోమటిరెడ్డి వెంకట రెడ్డి కి అత్యంత సన్నిహితుడుగా, భువనగిరి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడైన పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ అన్ని విధాలా ఆదుకుంటూ ముందు వరుసలో ఉంటాడని ప్రజలు చర్చించుకుంటు న్నారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికలలో భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ పేరు పరిశీలనకు వార్ రూమ్ వరకు వెళ్ళింది. నియోజకవర్గ ప్రజలు ఈసారి బీసీ వర్గానికే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలని మేమంతా శివరాజ్ గౌడ్ కు వెన్నుదన్నుగా ఉండి గెలిపించుకుంటామని ఓట్ల పరంగా ఎక్కువ శాతం ఉన్న బీసీ లు బలంగా విశ్వసిస్తున్నారు. భువనగిరి కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థిగా టికెట్ బీసీ లకు కేటాయించి, భువనగిరి టౌన్, భువనగిరి, వలిగొండ మండలాల్లో ఉన్నత విద్యావంతుడిగా, ప్రజలతో, కార్యకర్తలతో మంచి సత్సంబంధాలు ఉన్నటువంటి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ కు ఇస్తే గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు, గెలిపించుకుంటామనే ధీమా నియోజకవర్గ ప్రజలలో పటిష్టంగా ఉన్నట్టు, ఇదే విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అధిష్టానానికి సమాచారం చేరవేసినట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.

# మంత్రి కేటీఆర్ పర్యటనకు పక్కడ్బందీ ఏర్పాట్లు





**వరంగల్, సెప్టెంబర్ 30, మనం ప్రతినిధి :** అక్టోబర్ 6 వ తేదిన ఐటి మరియు మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు అనంతరం నిర్వహించనున్న సంక్షేమ సమావేశ సభ నిర్వహించనున్న దృష్ట్యా ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ ను శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మసూద్, డిసిపి అబ్దుల్ బారి, ఆర్డీఓ వాసుచంద్ర, ఏసిపి లు, రెవెన్యూ, పోలీస్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసి పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంక్షేమ సమావేశ ఏర్పాట్లు, సభాస్థలి, సభకు వచ్చే ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చేయాల్సిన పటిష్టమైన ఏర్పాట్లపై పోలీసు ఉన్నతాధికారులతో వారు చర్చించారు. సమావేశ స్థలికి వచ్చే వాహనాల పార్కింగ్, సమావేశం ముగిసిన తరువాత ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం కలగకుండా వాహనాలు వెళ్లే దారులపై వారు సమీక్షించారు. కట్టుదిట్టమైన భద్రతతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి సహకారంతో కోటి రూపాయల సిసి రోడ్ల పనులు ప్రారంభం





**స్టేషన్ఘన్పూర్, సెప్టెంబర్ 30, మనం న్యూస్:** స్టేషన్ఘన్పూర్ మండలం చాగల్లు గ్రామంలో కమ్మరి పేటకు, కాపువాడ, గాండ్లవాడ, మాజీ ఉపముఖ్యమంత్రి ప్రస్తుత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సహకారంతో కోటి రూపాయల సిసి రోడ్ల పనులకు స్థానిక సర్పంచ్ పోగుల సారంగపాణి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోగుల సారంగపాణి మాట్లాడుతూ చాగల్లు గ్రామానికి కడియం శ్రీహరి వచ్చిన సందర్భంగా ఇక్కడి పరిస్థితులను చూశాడని కాపు వాడ, గాండ్ల వాడ, కమ్మరిపేటకు వెళ్లే రోడ్ల పరిస్థితిని చూసి ఆయన స్వయంగా ఈ నిధులను ఏర్పాటు చేశాడని 1994 లో ఈ ప్రాంతానికి వచ్చిన కడియం శ్రీహరి చాగల్లు గ్రామానికి అనేక నిధులు కేటాయించాడని ఆ నిధులతోటి ఈ రోజు గ్రామం అభివృద్ధి చెందినదని మళ్లీ ఒక్కసారి అవకాశం ఇస్తే మన గ్రామానికి మరెన్నో నిధులు అందించి అభివృద్ధి చేస్తాడని గ్రామ ప్రజలందరూ కడియం శ్రీహరికి మద్దతు నివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వారికి ప్రత్యేకంగా గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. ఎంపీటీసీ రమేష్. మాజీ ఎంపీటీసీ బాస్కుల సామేలు, మాజీ సర్పంచ్ రజిత నరసయ్య, ఉప సర్పంచ్ రజిత రాజేష్, ఐలయ్య, కుమార్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ గణపతి



**లింగాల ఘనపురం, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** మండలంలోని నేలపోగుల గ్రామంలో అనారోగ్యంతో మృతి చేందిన ఆకుల చిన్న సోమయ్య మరణించగా ఆ కుటుంబాన్ని శనివారం గ్రామ సర్పంచ్ దూసరి గణపతి ఓదార్చి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబానికి రూ. 5000/- లు ఆర్థిక సహాయం చేశారు. వీరి వెంట గౌడ సంఘం అధ్యక్షులు పరిధుల ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఆకుల చిన్నకృష్ణ, బిఆర్ఎస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూసరి వెంకన్న, బెజ్జం ఉపేందర్, అబ్బగోని ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత బాంధవుడు కేసీఆర్

### -మాలమహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 30, మనం న్యూస్ :** దళితుల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున మన ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళిత బంధు ప్రవేశపెట్టడం, ఇచ్చిన మాటను అమలు చేయడం హర్షనీయమని మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు అన్నారు. శనివారం చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో మాల మహానాడు అత్యవసర సమావేశం మాల మహానాడు డివిజన్ అధ్యక్షుడు కడగండ్ల అశోక్ రావ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు మాట్లాడుతూ దళితుల సాధికారత కోసం మన ముఖ్యమంత్రి ఎంతో మేదో మధనం చేసి, దళిత బందు పథకం లాంటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిన కేసీఆర్ తెలంగాణ దళిత బాంధవుడని వారు అన్నారు. మొదటి విడత దళిత బంధు పథకంలో నియోజకవర్గానికి వందమందికి సఫలంగా అమలు జరపటం, ఈ ఆర్థిక సంవత్సరంలో 118 అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది దళిత లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయలు ఇవ్వడం అనేది చారిత్రకమైన అంశమని అన్నారు. అలాగే నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది నియోజకవర్గ దళిత సామాజిక వర్గ అభివృద్ధి కోసం నిస్వార్థంగా పనిచేస్తున్నారని దళిత ప్రజలు పెద్దికి రుణపడి ఉంటారని అన్నారు. ఇప్పటికయినా దళితులపై చిత్త శుద్ధి ఉంటే దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో దళిత బందు పథకాన్ని అమలుచేసి దళితుల అభివృద్ధి కి తోడ్పడాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య, కనుకుల శ్రీను, చెదలు శ్రీను, జక్కుల సాంబయ్య, వేణు, సంపత్, కనుకుల సాలయ్య, నర్సయ్య, భుపెల్లి ప్రసాద్, దోమ సంపత్, కనుకుల కరుణాకర్, కనుకుల బాబు, తదితరులు పాల్గొన్నారు.